జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 13 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 5



# ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నేరాల పరిశోధన, నిందితుల గుర్తింపును వేగవంతం చేయడానికి క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్ సిస్టమ్స్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.బుధవారం ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా చేరుకున్న పోలీస్ కమిషనర్ బాధిత ఫిర్యాదుదారులతో మాట్లాడారు. అనంతరం స్టేషన్ నిర్వహణ, పోలీసుల పని తీరు, విచారణ నివేదికలు,సిసిటీఎన్ఎస్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్స్ లో వస్తున్న అధునాతన పద్ధతులను అందిపుచ్చుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్లలో

మిగతా 2 లో...

# ప్రభుత్వ లాంఛనాలతో నవీన్ అంత్యక్రియలు



- నివాళ్లు అర్పించిన కలెక్టర్, డీఎఫ్వో, ఎమ్మెల్యే
- ప్రభుత్వం ద్వారా త్వరితంగా బెనిఫిట్స్

**కారేపల్లి, ఆగస్టు 12, ప్రజాజ్యోతి:** విద్యుత్ తో అడవి జంతువుల వేటను అడ్డుకోవటానికి వెళ్లి వేటగాళ్లు పెట్టిన విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోత్ నవీన్ అంత్యక్రియలు బుధవారం సింగరేణి మండలం వెంకట్యాతండాలో జరిగింది. సింగరేణి మాజీ ఎంపీపీ, జడ్పిటిసి బానోత్ దేవ్లానాయక్, వెంకిట్యాతండా సర్పంచ్ బానోత్ బూలీల చిన్న కుమారుడైన నవీన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రేంజ్ పరిధిలోని చెరువు సింగారం వేస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. రెండు నెలల క్రితం అక్కడికి బదిలీ కావటం అక్కడ విధి నిర్వాహణలో మృతి చెందటంతో మండలంలో విషాధచ్చాయలు నెలకొన్నాయి. మృతదేహాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎఫ్వో సిదార్ధ విక్రమ్ సింగ్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సందర్శించి నివాళ్లు అర్పించారు. విధి నిర్వాహణలో మృతి చెందిన నవీన్ కుటుంబానికి అన్ని విధాల అదుకుంటామని అధికారులు, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా, అటవీశాఖ ద్వారా అందాల్సిన బెనిఫిట్స్ ను త్వరితగతిన

మిగతా 2 లో...




## ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో...

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

- రెండు, మూడు రోజుల వర్షాలను చూసి అధిక నీటి అవసర మయ్యే పంటలు సాగు చేయెుద్దు
- భూగర్భ జలాలను పొదుపుగా వినియోగిస్తూ త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహించాలి
- ఎల్‌నినో పరిస్థితులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి
- మీడియాకు కలెక్టర్ సూచన
- ఎల్‌నినో పరిస్థితులపై కలెక్టరేట్ లో మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న వర్షపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.ఎల్‌నినో పరిస్థితులు, జిల్లాలో వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, వ్యవసాయంపై ప్రభావం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ నిపుణుల అంచనాలు, జిల్లాలో నెలకొన్న పరిస్థితులను కలెక్టర్ వివరించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం రాబోయే రెండు నుంచి మూడు నెలల్లో ఎల్‌నినో ప్రభావం బలంగా

మిగతా 2 లో...

- గ్రామీణ ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం మరియు ఆరోగ్య శాఖ ప్రత్యేక దృష్టిసారించాలి . గ్రామీణ ప్రాంతాల్లో సరైన అర్హత, అనుమతి లేని వ్యక్తులు వైద్యం అందిస్తుండటం,ఇష్టారాజ్యంగా మందులు విక్రయించడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవలపై ప్రజల్లో పూర్తి అవగాహన లేకపోవడం వల్ల ఉత్పన్నమవుతున్న సమస్యలపై సమగ్ర పరిశీలన చేయాలి. అర్హత లేని వైద్య ప్రాక్టీస్, బెడ్లపై సలైన్లు ఎక్కించడం చట్టవిరుద్ధం గ్రామాల్లో

మిగతా 2 లో...



2 లో..

## గ్రామీణ ప్రాంతాల్లో..

# అర్హత లేని వైద్యం

## గురుకులంలో సమస్యలపై సబ్ కలెక్టర్ ఆరా



**కల్లూరు, ఆగస్టు 12, ప్రజా జ్యోతి** పెనుబల్లి మండలం అడవిమల్లెల గురుకుల పాఠశాలను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ బుధవారం పరిశీలించారు. పాఠశాల వసతి గృహ పరిస్థితులను పరిశీలించిన ఆయన విద్యార్థులు సిబ్బందితో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు భద్రత పారిశుధ్యం పై వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎలుకల నిర్మూలనకు తక్షణమే సమగ్ర చర్య చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గృహం ఇతర ప్రాంతాల్లో ఎలుకలు ప్రవేశించకుండా దెబ్బతిన్న మెస్ లను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు అవసరమైన చోట కొత్త మెష్ ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల వసతి గృహ ప్రాంగణాల్లో నిరంతర పారిశుద్ధ్యన్ని పర్యవేక్షించాలని చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ క్రమం తప్పకుండా పెస్ట్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైన పనులు అంటేనే పూర్తి చేసి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్

(మొదటి పేజీ తరువాయి...)

డేటా నమోదు, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత,సాంకేతికతను మెరుగుపరచడంలో ఈ వ్యవస్థ అత్యంత కీలకమని స్పష్టం చేశారు.జిల్లాలో వివిధ రకాల నేరాలకు పాల్పడుతున్న వారిని కనిపెట్టేందుకు ఈ ప్రాజెక్టులో నూతన పద్ధతులు ప్రవేశపెడుతున్నారని ,వాటిపై పరిణితి సాధించాలని సూచించారు. ఉన్నతాధికారులు ప్రాజెక్టును సమర్థవంతంగా ఉపయోగించాలని తద్వారా క్రింది స్థాయి సిబ్బంది మరింత మెరుగ్గా వినియోగించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.ప్రాజెక్టులో భాగంగా ఈ–సమన్స్, ఈ–సాక్ష్యా వంటి వాటిని విస్తృతంగా ఉపయోగించాలని వివరించారు. రౌడీ షీటర్ల ను కౌన్సిలింగ్ చేయాలని, అదేవిదంగా నిఘా పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి పాల్గొన్నారు.

## ప్రభుత్వ లాంచనాలతో నవీన్ అంత్యక్రియలు



(మొదటి పేజీ తరువాయి...)

అందేలా చూడాలని, విధి నిర్వాహణలో మృతి చెందితో రూ.కోటి ఇస్తామన్నా సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని కుటుంబ సభ్యులు వివిధ పార్టీలనాయకులు డిమాండ్ చేశారు.

**కారేపల్లిలో భారీ ఊరేగింపు**

భద్రాచలం నుండి ఫారెస్టు బీట్ ఆఫీసర్ బానోత్ నవీన్ మృతదేహం కారేపల్లి తీసుకవస్తున్న సందర్భంగా భారీ ఊరేగింపు నిర్వహించారు. యువకులు అధిక సంఖ్య పాల్గొని తోటి మిత్రునికి నివాళ్లు ఆర్పించారు. భ్రదాచలం అసుప్రతిలో నవీన్ మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ సందర్శించి నివాళ్లు ఆర్పించారు. మృత దేహాన్ని వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పగడాల మంజుల, బానోత్ రాంమ్మూర్తి, మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, నాయకులు నర్సింగ్ శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, పెద్దబోయిన ఉమాశంకర్, గుడిపుడి తిరుమలరావు, గుగులోత్ భీముడు, కడియాల సుధాకర్, ఈసాల నాగేశ్వరరావు, వాంకుడోత్ గోపాల్, సర్పంచ్ లు భూక్య రంజిత్, బానోత్ హీరాలాల్, మేదరి వీర్రపతాప్, పొడుగు పెంటయ్య, ఈసాల వెంకటేశ్వర్లు, కల్తి భద్రయ్య, దారావత్ మంగీలాల్, పూ ఎల్లయ్య, నాయకులు సాయన్నీ తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, అడపా పుల్లారావు, లాకావత్ లక్ష్మన్, వాంకుడోత్ జగన్, సీపీఎం నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాల మహానాడు అధ్యక్షుడు ఎర్రా నరసింహారావు 10వ వర్ధంతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మాల మహానాడు అధ్యక్షుడు,ప్రజల మనిషి ఎర్రా నరసింహారావు 10వ వర్ధంతి వేడుకలను బుధవారం కుటుంబ సభ్యులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు.మాల సంక్షేమానికి, మాలల హక్కుల కోసం తన జీవితాంతం ఎనలేని సేవలు అందించిన మహనీయుడు నరసింహారావు, మాల మహానాడు అధ్యక్షుడు గారిని కాకుండా అన్ని కులాలతో అందరి ఆదరభిమానాలను గెలుచుకున్న ఎర్ర నరసింహారావు,మాల మహానాడు అధ్యక్షుడిగా సమాజంలో మాలల ఆత్మగౌరవం కోసం అనేక పోరాటాలు చేశారు.తన నాయకత్వంలో ఎన్నో సంక్షేమ,సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజల గుండెల్లో ప్రత్యేక గుర్తింపును సాధించారు.ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, పోరాట పటిమతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును నిరూపించుకున్నారు.మాల మహానాడు అధ్యక్షుడిగా సమాజానికి చేసిన సేవలు,అందించిన నాయకత్వం ద్వారా ఆయన అపారమైన విజయాన్నిపొందారు.ఆయన దూరమై 10సంవత్సరాలు గడిచినా, ఆయన అందించిన ఆశయాలు,జ్ఞాపకాలు అందరి హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయి.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు,అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల్లో అర్హత లేని వైద్యం

(మొదటి పేజీ తరువాయి...)

పి.ఎం.పి (పీఎంపీ – ప్రైవేట్ మెడికల్ ప్రాక్టిషనర్ ) ఆర్.ఎం.పి అని పిలువబడే వ్యక్తులు శాస్త్రీయమైన వైద్య డిగ్రీ ( ఎంబిబిఎస్, బి ఏ ఎం ఎస్ ) లేకపోయినప్పటికీ, తామే ఏకైక వైద్యులమనే ధోరణితో వ్యవహరిస్తున్నరు.



సెలైన్ల వాడకం పై నిషేధం: సరైన అర్హత లేని వ్యక్తులు తమ క్లినిక్‌లలో లేదా గదులలో రోగులను బెడ్లపై పడుకోబెట్టి,అత్యవసరం లేకున్నా అనవసరంగా సెలైన్లు ఎక్కించడం చట్టరీత్యా తీవ్రమైన నేరం. అని చెప్పిన పట్టించుకోని గ్రామీణ వైద్యులు. అలాంటి వ్యక్తులపై గురిపెట్టి కఠిన చర్యలు తీసుకోవాలి.

ఆరోగ్య ప్రమాదాలు: తెలిసి తెలియని వైద్యంతో గ్రామీణ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్న వైద్యులు,అలవాటుగా ఇచ్చే యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్లు మరియు అవసరం లేని సెలైన్ల వల్ల రోగుల మూత్రపిండాలు,కాలేయం దెబ్బతినే ప్రమాదం ఉంది.

చట్టపరమైన చర్యలు: క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం సరైన వైద్య విద్య లేకపోయినా బెడ్లు ఏర్పాటు చేసి, అడ్మిషన్ల తరహాలో వైద్యం అందించే ప్రాక్టీషనర్లపై కఠిన చట్టపరమైన కేసులు నమోదు చేయబడలి.

అనధికారిక మెడికల్ షాపులు – అధిక ధరలకు మందుల విక్రయం

పల్లెటూర్లలో అనేకమంది స్వతహాగా ఎలాంటి డ్రగ్ లైసెన్స్ లేకుండా మందుల షాపులు ఏర్పాటు చేయడం,ప్రామాణికం లేని మందులను విక్రయించడం గమనించడమైనది.

అధిక ధరల దోపిడీ: గ్రామీణ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఎమ్.ఆర్.పి కంటే అధిక ధరలకు మందులు విక్రయించడం జరుగుతోంది.

తనిఖీలు ముమ్మరం: డ్రగ్ ఇన్స్పెక్టర్లు, మండల వైద్యాధికారులు రెవెన్యూ యంత్రాంగం ఉమ్మడిగా గ్రామీణ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలను నిర్వహించాలి. లైసెన్స్ లేని మెడికల్ షాపులను తక్షణమే సీల్ చేసి,బాధ్యులపై డ్రగ్స్ అండ్ కాస్మటిక్స్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలి. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పూర్తిస్థాయి వైద్యాధికారుల పర్యవేక్షణ మండల కేంద్రాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరుపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ చూపాలి.

24 గంటల సేవలు: ప్రతి పీహెచ్సి లో అర్హత కలిగిన ప్రభుత్వ వైద్యులు ఎం బి బి ఎస్ , నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉంచాలి.

అత్యవసర వైద్యం: హాస్పటల్లో డాక్టర్లు నర్సులు అందుబాటులో ఉండాలి. ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ వైపు వెళ్లకుండాపి.హెచ్.సి వచ్చే విధంగా అవగాహన పెంచాలి.

అవగాహన – ప్రజలకు సూచనలు

గ్రామీణ ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవలను పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టాలి

అవగాహన కార్యక్రమాలు: గ్రామాల్లో ఆశా వర్కర్లు, ఎన్.ఎమ్.ఎమ్ లు, గ్రామ పంచాయతీల ద్వారా పి.హెచ్.సి సేవలు, ఉచిత మందులు,తప్పుడు వైద్యం వల్ల జరిగే నష్టాలపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి.

రోగులకు పిలుపు: ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు నేరుగా మండల కేంద్రంలోని పి.హెచ్.సి ని గానీ, సమీపంలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌ని గాని సంప్రదించే విధంగా అవగాహన కలిగించాలని ప్రజల కోరుతున్నారు.

# ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఉండే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. రెండు మూడు రోజుల పాటు వర్షాలు కురిసిన వెంటనే సాధారణ వర్షపాతం ఉంటుందని భావించి రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటల సాగుకు వెళ్లవద్దని సూచించారు. ఆకాశంలో మేఘాలు ఏర్పడినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం తక్కువగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు.రైతులు వర్షాలను మాత్రమే కాకుండా భవిష్యత్తులో నీటి లభ్యతను కూడా దృష్టిలో ఉంచుకుని పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా నీటి ఆధారిత పంటలను సాగు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందుగానే ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, భూగర్భ జలాల లభ్యతపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

### భూగర్భ జలాలు 6.5 నుంచి 8 అడుగుల మేర తగ్గాయి

గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ప్రస్తుతం భూగర్భ జల మట్టాలు సుమారు 6.5 నుంచి 8 అడుగుల మేర తగ్గాయని కలెక్టర్ తెలిపారు. బోర్లు ఉన్నాయనే కారణంతో వ్యవసాయం చేసుకోవచ్చని రైతులు భావించవద్దని సూచించారు.రానున్న నెలన్నర రోజుల్లో భూగర్భ జలాల లభ్యత మరింత తగ్గే అవకాశం ఉందని, ఈ పరిస్థితిని రైతులు ముందుగానే పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో నీరు అత్యంత విలువైన వనరులని, అందుబాటులో ఉన్న నీటిని ఆచితూచి వినియోగించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. వచ్చే జూలై వరకు అందుబాటులో ఉన్న భూగర్భ జలాలను త్రాగునీటి అవసరాలకు వినియోగించాల్సి ఉంటుందని అన్నారు. వ్యవసాయ అవసరాలతో పాటు భవిష్యత్తులో ప్రజల తాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగంపై జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

### తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగుకు ప్రాధాన్యత

ప్రస్తుతం జిల్లాలో రైతులకు పొద్దు తిరుగుడు,పప్పుధాన్యాలు, కంది, పెసర తదితర తక్కువ నీటి అవసరమయ్యే పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పప్పు ధాన్యాల విత్తనాలను రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నామని అన్నారు.నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతులు భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని కోరారు.సత్తుపల్లి ప్రాంతంలో రైతులు విస్తారంగా వరి సాగు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.అక్కడి రైతులకు ఇప్పటికే పలుమార్లు వరి సాగు చేయవద్దని సూచించామని పేర్కొన్నారు. ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితిపై వాస్తవ సమాచారాన్నిరైతులకు చేరవేయడంలో మీడియా కూడా కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు. వర్షపాతం, భూగర్భ జలాల వివరాలను మీడియాకు అందించాలి.జిల్లాలో నమోదవుతున్న వర్షపాతం,భూగర్భ జలాల పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని క్రమం తప్పకుండా మీడియాకు అందించాలని కలెక్టర్ సీపీఓను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతపై ప్రజలకు, రైతులకు ఎప్పటి కప్పుడు వాస్తవ సమాచారాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు.ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో ముందస్తు అవగాహన కల్పించడం ద్వారా అధిక నీటి అవసరమయ్యే పంటల సాగును నియంత్రించవచ్చని, తద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను కొంతమేర నివారించవచ్చని కలెక్టర్ తెలిపారు.

### వర్షపు నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు

జిల్లాలో సోక్‌పిట్లు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలో సుమారు 80 వేల మంది రైతులను ఫామ్ పాండ్ల నిర్మాణానికి గుర్తించామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు సుమారు 3 వేల మంది రైతులు ఫామ్ పాండ్ల నిర్మాణానికి అంగీకారం తెలిపారని,అంగీకారం తెలిపిన రైతుల పొలాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని చెప్పారు. మిగిలిన రైతులను కూడా ఫామ్ పాండ్ల నిర్మాణానికి అంగీకరించేలా అధికారులు అవగాహన కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ప్రభుత్వ భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ కోసం రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### వర్షాకాలం పూర్తయిన తర్వాతే కరువు పరిస్థితులపై నిర్ణయం

ప్రస్తుతం జిల్లాలో తక్కువ వర్షపాతం లేదా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని నిర్ధారించలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు,నిర్దేశిత విధానాల ప్రకారం వర్షాకాలం పూర్తయిన అనంతరం మాత్రమే వర్షపాతం, పంటల పరిస్థితి, ఇతర సంబంధిత అంశాలను పరిశీలించి తక్కువ వర్షపాతం లేదా కరువు పరిస్థితులపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.అందుబాటులో ఉన్న నీటి వనరులను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ అన్నారు. రైతులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే నీటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు.అనంతరం పాత్రికేయులు ఎల్‌నినో ప్రభావం,వర్షపాతం,భూగర్భ జలాలు,పంటల సాగు,రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాలు,నీటి సంరక్షణ,తదితర అంశాలపై అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.ఈ మీడియా సమావేశంలో ఇరిగేషన్ సిఈ వాసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు, యాభై ఏడు వేలు జరిమానా

- ప్రాసిక్యూషన్ సహకరించిన అధికారులును అభినందించిన పోలీసు కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

పాఠశాలకు వెళ్లిన బాలికను తన మాయ మాటలతో బయటకు తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందితుడికి జీవిత కాలం పాటు జైలు శిక్ష, యాభై ఏడు వేల రూపాయలు జరిమానాలు విధిస్తూ మొదటి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు గౌరవనీయ న్యాయమూర్తి డా. పుల్లభట్ల పోగడ కృష్ణ అర్జున్ బుధవారం తీర్పు వెల్లడించారని టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. 2023 సెప్టెంబర్ 20న నిందితుడైన సూర్యాపేట జిల్లా,అంజనపురి కాలనీ చెందిన,అప్పుడు ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలిక ఇంటి ప్రక్కనే నివాసం ఉంటున్న అల్లి రాకేష్ 22 సం,, పాఠశాలకు వెళ్లిన బాలికను మాయమాటలతో బలవంతంగా బయటకు తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ Cr. నం.425/2023.SC.NO .83/2023. U/S 366,376,506ఐపీసీ , సెక్షన్. పోక్సో చట్టం 2012 కింద కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు పూర్వపరాలు,సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి వాదించారు. అప్పటి విచారణ అధికారి ఇన్స్పెక్టర్ కుమారస్వామి,ప్రస్తుత ఇన్స్పెక్టర్ బాల కృష్ణ,భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ తల్లా. రమణ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీకాంత్,హోంగార్డ్ అయూబ్,చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## నవీన్ కుటుంబానికి కోటి పరిహారం ఇవ్వాలి

- అక్రమ వేటగాళ్లపై కఠిన మైన శిక్షలు విధించాలి
- అటవీ సిబ్బందికి ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి
- ఉమ్మడి ఖమ్మం జిల్లాగిరి జన నాయకుడు అజ్మీరా వీరన్న



**కారేపల్లి, ఆగస్టు 12, ప్రజా జ్యోతి:**సింగరేణి మండల పరిధిలోని వెంకటియా తండా గ్రామనివాసి మాజీ ఎంపీపీ, జడ్పిటిసి బానోతు దేవలా నాయక్ కుమారుడు ఎఫ్ బి ఓ బానోతు నవీన్ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయినాడు. వేటగాండ్ల ఉచ్చులకు బలైపోయిన బానోత్ నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గిరిజన నాయకుడు అజ్మీరా వీరన్న డిమాండ్ చేశారు. నవీన్ కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం ప్రకటించాలని, ఆయన భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. పిల్లలకు రాష్ట్రస్థాయిలో కార్పొరేట్ ప్రమాణాలతో ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో అటవీ సిబ్బంది ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు.

### ››› అటవీ సిబ్బందికి భద్రత కల్పించాలి....

అడవుల్లో అక్రమ వేటను అడ్డుకునే క్రమంలో అటవీ సిబ్బంది ప్రాణాలను పణంగా పెడుతున్నారని వీరన్న అన్నారు. ముఖ్యంగా రాత్రివేళ అటవీ ప్రాంతాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక భద్రతా ప్రోటోకాల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రక్షణ పరికరాలు, అవసరమైన బలగాల సహకారం తప్పనిసరిగా అందించాలని కోరారు.

### ››› విద్యుత్ ఉచ్చులతో వేటకు అడ్డుకట్ట వేయాలి....

విద్యుత్ తీగలు అమర్చి వన్యప్రాణులను వేటాడే వారిపై కఠిన చర్యలు తీసుకునే లా ప్రత్యేక నిబంధనలు రూపొందించాలని వీరన్న డిమాండ్ చేశారు. వన్యప్రాణుల సంరక్షణ చట్టాలను ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు, అక్రమ విద్యుత్ ఉచ్చులు, వేట సామగ్రి, ప్రమాదకర పద్ధతులు ఉపయోగించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే నిబంధనల మేరకు నిందితుల ఆస్తుల స్వాధీనం వంటి చర్యలు కూడా చేపట్టాలని కోరారు.వన్యప్రాణులను కాపాడాల్సిన అటవీ అధికారులు ప్రాణాలు కోల్పోతుంటే ప్రభుత్వం ప్రేక్షక పాత్రలో ఉండకూడదు. ఒక నవీన్‌ను కోల్పోయిన తర్వాత మరో కుటుంబం కన్నీరు పెట్టుకునే పరిస్థితి రాకుండా ప్రభుత్వం తక్షణమే విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలిఅని వీరన్న అన్నారు. నవీన్ కుటుంబానికి న్యాయం చేయడం కేవలం పరిహారం చెల్లించడంతో పూర్తికాదని, అటవీ సిబ్బంది భద్రతకు శాశ్వత రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.నవీన్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు,అటవీ సిబ్బంది భద్రత కోసం ప్రభుత్వం స్పష్టమైన చర్యలు ప్రకటించే వరకు గిరిజన సమాజం నిశ్శబ్దంగా ఉండదని వీరన్న హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు, వన్యప్రాణుల అక్రమ వేటకు అడ్డుకట్ట వేసేలా చట్టాలను కఠినంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## భారత్ మాతాకీ జై...వందేమాతరం

- మండల కేంద్రంలో హోరెత్తిన నినాదాలు



**నేలకొండపల్లి, ఆగస్టు 12 ప్రజా జ్యోతి:**మండల కేంద్రంలో భారత్ మాతాకీ జై.... వందేమాతరం నినాదాలతో హోరెత్తింది. ప్రధాని మోడీ పిలుపు మేరకు బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ను నిర్వహించారు. మండల కేంద్రంలో భారీ ప్రదర్శన చేపట్టారు. భారత్ మాతాకీ జై...వందేమాతరం నినాదాలు...జాతీయ జెండా పట్టుకుని ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు...జాతీయ జెండా..మన దేశం గౌరవం.. ఐక్యతకు ప్రతీక అన్నారు. ప్రతీ భారతీయుడులో దేశ భక్తి ని మరింత బలపరచటాలనే – ఉద్దేశ్యంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ఎంతో స్ఫూరిదాయకం అన్నారు. యువత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజెపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, అనంతు ఉపేందర్ గౌడ్, చావా కిరణ్, మల్లెబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, గుండు ఆజయ్, సురేష్, హనుమంతు, సాగర్, మన్నె కృష్ణయ్య, గోవింద్, రామకృష్ణ, దివాకర్, మల్లికార్జున్ అనిల్, హర్ష, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు మస్తాన్ కు పరామర్శ

- పరామర్శించిన మాజీ జడ్పీటీసీ బానోతు కొండ



**బోనకల్, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్న షేక్ గుంటూరు మస్తాన్‌ను బోనకల్ మాజీ జడ్పీటీసీ బానోతు కొండ, బోనకల్ సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం గుంటూరు మస్తాన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని సాధారణ జీవితం కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మస్తాన్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. పరామర్శించిన వారిలో తెల్లూరి రమేష్, గుగులోతు శ్రీను, గుగులోతు రమేష్, రంగ జనార్ధన్ రావు, మరీదు శేషు, జర్పుల శివకృష్ణ, శ్రీను, షేక్ మీరా సాహెబ్, చిట్టూరి శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను, అంతోటి శ్రీను, గంగుల పుల్లయ్య, పలువురు స్థానికులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ దేవుల నాయక్ ను పరమర్శించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

- డిఎఫ్ఓ తో మాట్లాడిన రాములు నాయక్



**కారేపల్లి, ఆగస్టు 12, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్ కుమారుడు ఎఫ్ బి ఓ బానోతు నవీన్ విధి నిర్వహణలో బూర్గంపాడు రేంజి పరిధిలో బుధవారం వే వేటగాళ్లు అమర్చిన విద్యుత్తు ఉచ్చులకు గురై మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ భద్రాచలం వెళ్లి మృతదేహానికి సందర్శించారు. మృతుని తండ్రి మాజీ ఎంపిపి బానోతు దేవుల నాయక్ ను పరామర్శించారు. కన్నీరు మున్నిరైన దేవుల నాయక్ కుటుంబ సభ్యులను మనోధైర్యం అందించారు. అనంతరం డీఎఫ్ఓ తో మాట్లాడి జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సర్పంచ్ ధరావత్ మంగిలాల్, మాజీ సర్పంచ్ వాంకుడోత్ కృష్ణ ,సీనియర్ నాయకులు వాంకుడోత్ గోపాల్, అజ్మీరా వీరన్న, ఏన్కూరు నాయకులు బానోత్ సురేష్ తదితరులు ఉన్నారు.

## నీటిని వృధా చేస్తే సహించేది లేదు

- జలసిరి పనులు శర వేగంగా పూర్తి చేయాలి
- ప్రతీ ఇంటా ఇంకుడు గుంత ఉండాల్సిందే
- జిల్లా పంచాయతీ అధికారి డి. వినోద్ కుమార్





**నేలకొండపల్లి, ఆగస్టు 12 ప్రజా జ్యోతి:**గ్రామాలలో నీటిని ఒడిసిపట్టాలని... చుక్క నీటిని వృధా చేసిన సహించేది లేదని జిల్లా పంచాయతీ అధికారి డి.వినోద్కుమార్ హెచ్చరించారు. మండలం లోని ఆజయ్ తండా, చెరువుమాధారం పంచాయతీలలో బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. పలు ఇళ్లలో ఇంకుడు గుంతలను డ్రైయినేజీ లను పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రస్తుత పరిస్థితులలో నీటిని పోదుపు గా వాడుకోవాలి సూచించారు. పంచాయతీలలో నీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంచినీటి పైపులకు ట్యాప్ లేకుండా నీటిని వృధాగా వదులుతున్నారని పలుచోట్ల ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. వెంటనే ఆ పంచాయతీలలో నీటి రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రతీ ఇంటా ఇంకుడు గుంత తప్పకుండా ఉండాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. నీటి కుంటలకు రైతుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ ఇంకుడు గుంతలను గుర్తించి వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా జలసిరి పథకంలో గుర్తించిన పనులను సకాలంలో శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతీ పంచాయతీలో షెడ్యూల్ ప్రకారం ఫాగింగ్ చేయించాలన్నారు. డ్రైడే..ఫ్రైడే కార్యక్రమాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ను ఆకస్మికంగా తనీఖీలు చేయించి... నిర్లక్ష్యం చేసిన వారి పై చర్యలు తీసుకునేందుకు కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. ప్రతీ పంచాయతీలో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని సూచించారు. ఇంకుడు, పంట కుంటల పై అవగాహాన కల్పించాలన్నారు. యూజర్ ఐడీ..పాస్వర్డ్ ఎవరికి సంబంధించిన వారివి వారే దగ్ధర చాలా గోప్యంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆజయ్‌ండా పంచాయతీ సర్పంచ్ తేజావత్ శివాజీ, పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్ లు ఉన్నారు.

## కాంగ్రెస్ కమిటి లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత

- యువత కు కమిటి లో తగిన ప్రాధాన్యత కల్పిస్తాం
- కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జీ శ్రీనివాస్ యాదవ్



**నేలకొండపల్లి, ఆగస్టు 12 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ స్థానిక సంస్థల కమిటీలలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ కమిటీ ఎన్నికల మండల ఇంచార్జీ బీ. శ్రీనివాస్ యాదవ్ సూచించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు...పీసీసీ ఆదేశాల మేరకు గ్రామ స్థాయి కమిటిలతో పాటు అనుబంధ సంఘాల కు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీలో కష్టపడ్డ వారికి ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కమిటి లలో యవత కు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయి కమిటిలే కీలకం అన్నారు. అందుకే గ్రామ కమిటీలు వివాదాలు లేకుండా ఎన్నుకోవాలని సూచించారు. ఈ నెల 20 లోపు కమిటి లను పూర్తి చేయాలన్నారు. గ్రామ, కమిటిలతో పాటు అనుబంధ సంఘాల కమిటి లను కూడ ఎన్నుకోవాలని సూచించారు. పార్టీ ఆదేశాలను ప్రతీ కార్యకర్త పాటించాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, నాయకులు నెల్లూరి భద్రయ్య, బొందయ్య, యడవల్లి నాగరాజు, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్, నల్లాని మల్లిఖార్జునావు, కడియాల నరేష్, ఆయా పంచాయతీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## కాకరవాయి ముత్యాలమ్మ సెంటర్‌లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు

- ప్రధాన సెంటర్లపై ప్రత్యేక చొరవ



**తిరుమ లాయ పాలెం, ప్రజా జ్యోతి, ఆగస్టు 12** గ్రామాభివృద్ధిని దృష్టి లో ఉంచుకొని కాకరవాయి గ్రామంలోని ప్రధాన సెంటర్లలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.ఇందులో భాగంగా మొట్ట మొదటిగా 12వ వార్డు పరిధిలోని ముత్యాలమ్మ సెంటర్‌లో కుదుర్ల మధు చొరవతో మునుపెన్నడూ లేని విధంగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు.గ్రామంలోని ముఖ్యమైన కూడళ్ల వద్ద అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ఆయా వార్డు సభ్యులు, ప్రజల నుంచి వస్తున్న వినతులను సర్పంచ్ గూడూరు ఉపేందర్ పరిశీలిస్తూ ముందుకు సాగుతున్నారు. వార్డుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నారని స్థానికులు తెలిపారు.వార్డు సభ్యుల వినతులకు ప్రాధాన్యతనిస్తూ, ప్రతి వార్డులోని సమస్యలను పరిష్కరించే దిశగా సర్పంచ్ ప్రత్యేక అవగాహనతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ముత్యాలమ్మ సెంటర్‌లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో రాత్రి వేళల్లో వెలుతురు అందడంతో పాటు ప్రజలకు, వాహనదారులకు సౌకర్యంగా ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద భద్రతా చర్యల్లో భాగంగా 12వ వార్డు సభ్యుడు కుదుర్ల మధు వినతి మేరకు నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ గూడూరు ఉపేందర్‌ను కోరారు. దీనిపై స్పందించిన సర్పంచ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# గ్రంథాలయం కేవలం పుస్తకాలు ఉండే ప్రదేశం కాదు

- బోనకల్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ లింగమనేని నళిని శ్రీ
- ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గ్రంథాలయ దినోత్సవం, ఎఫ్ ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు





**బోనకల్, ఆగస్టు 12(ప్రజా జ్యోతి):** ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని , ఎఫ్ ఆర్ రంగనాథన్ గారి 134 జయంతి సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లింగం నేని నళిని శ్రీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రంథాలయం అనేది కేవలం పుస్తకాలు ఉండే ప్రదేశం కాదు. అది జ్ఞానానికి నిలయం, విజ్ఞానానికి కేంద్రం, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకం ఒక మంచి పుస్తకం మనకు మంచి స్నేహితుడిగా ఉంటుందనీ, మనకు తెలియని విషయాలను పుస్తకాలు తెలియజేస్తాయి. మన ఆలోచన శక్తిని పెంచుతాయి. మంచి చెడులను గుర్తించే వివేకాన్ని కలిగిస్తాయి. చరిత్ర తెలుసుకోవడానికి విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి పుస్తకాలు ఎంతో సహాయపడతాయి అని తెలియజేశారు. కళాశాల గ్రంథ పాలకులు అనుముల మోహన్ మాట్లాడుతూ... ఎస్ఆర్ రంగనాథన్ 134వ జయంతి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన గారి కృషి ఫలితంగానే మన భారత దేశంలో గ్రంథాలయాలు ఏర్పడ్డాయి. ఇంటర్మీడియట్ విద్యార్థులు జీవితంలో గ్రంథాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. పాఠ్యపుస్తకాలతో పాటు సాహిత్యం, చరిత్ర, విజ్ఞాన శాస్త్రం, పోటీపరీక్షలు సంబంధించిన పుస్తకాలు, జీవిత చరిత్రలు, వార్తాపత్రికలు ముఖ్యమైన మ్యాగజైన్లు చదవడం ద్వారా మన జ్ఞానాన్ని విస్తృతం చేసుకోవచ్చు. ప్రస్తుతం మొబైల్ ఫోన్లు సోషల్ మీడియా మన జీవితంలో భాగమయ్యాయి, వాటిని పూర్తిగా దూరం చేసుకోవాల్సిన అవసరం లేదు. కానీ వాటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు పుస్తకానికి కూడా ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలి అని అన్నారు. తర్వాత లైబ్రరీ యన్ మోహన్ సార్ ని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు, కళాశాల సిబ్బంది పంభి. లక్ష్మీకాంతం,వున్నాం. రామకృష్ణ, మొగిలి.రమేష్, సారా రాజేంద్ర, తగరం. యశోద, యూ డి సి మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటమే CPI లక్ష్యం

- బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి.
- సీతారామ ప్రాజెక్టు భూనిర్వాసులకి వెంటనే నష్టపరిహారం చెల్లించాలి.
- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు డిమాండ్.
- అమర జీవి భాగం నారాయణ స్థూపానికి నివాళులర్పించిన సిపిఐ నేతలు.



**కారేపల్లి, ఆగస్టు 12, ప్రజా జ్యోతి:** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక, యువజన విద్యార్థి వ్యతిరేక విధానాలను తక్షణమే మానుకోవాలని సిపిఐ (CPI) జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపులో భాగంగా నిర్వహిస్తున్న 'సిపిఐ ప్రజా పోరుయాత్ర' ఏడవ రోజు బుధవారం సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు, బాజీ మల్లయ్య గూడెం గ్రామాలలో ప్రారంభమైంది. యాత్రకు ప్రజలు, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో హాజరైనారు..ఈ సందర్భంగా అమరజీవి భాగం నారాయణ 13వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాపార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి ఆవిష్కరించారు అనంతరం నారాయణ స్థూపానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు నివాళులు అర్పిస్తూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగం హేమంతరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీకి ప్రజాదరణ మద్దతు రోజురోజుకూ పెరుగుతోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, సామాన్యుల నడుము విరుస్తోందని విమర్శించారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నా, మరోవైపు సామాన్య ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు తీవ్ర వంచన చేశారు అన్నారు. ఎన్నికల సమయంలో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోదీ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువతను పూర్తిగా గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొని వచ్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో,కార్మికుల హక్కులను పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు. సామాజిక ఐక్యతను దెబ్బతీసే యత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, నిరంకుశ విధానాలను తిప్పికొట్టడానికి స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది. ఆయన అన్నారు.సీతారామ ప్రాజెక్టు ముంపుకు గురవుతున్న భూములను పరిశీలించి అక్కడ జరుగుతున్న కాలువ పనులు పరిశీలించారు.సీతారామ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న గిరిజనేతర రైతులకు పరిహారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు 50 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటున్న పోడు భూములకు వెంటనే పరిహారం మంజూరు చేయాలని రైతు కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పోడు భూములు నమ్ముకొని గిరిజనేతర రైతులు జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ వైఖరి వల్ల అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా పరిహారం మంజూరు చేయాలని ఆయన కోరారు. లింకు కెనాల్ ఏర్పాటు ద్వారా స్థానిక చెరువులు నింపి స్థానిక రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. త్యాగాలు చేసిన రైతుల్ని గుర్తించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. నిర్వాసితులకు అన్యాయం జరిగితే కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉద్యమాలు చేయక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్ర బాబు, లతా దేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు, రావి శివరామ కృష్ణ, సిహెచ్ సీతా మహాలక్ష్మి ,మెడికంటి వెంకట్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు బత్తినేని నీరజ ,ఉంగరాల సుధాకర్, గ్రామ శాఖ సీనియర్ నాయకులు పాటీ అనంత రామయ్య ,ముక్తునేని మోహన్ రావు, దుద్దుకూరు వెంకటేశ్వరరావు, శాఖ కార్యదర్శి బొమ్మగాని మహేష్, రైతు సంఘం జిల్లా నాయకులు పుచ్చకాయల శ్రీనివాస రావు, వడ్డే వెంకటయ్య, బావ్ సింగ్, ఆటో యూనియన్ నాయకులు మోహన్ రావు, ఏఐఎఫ్ మండల అధ్యక్షులు గోకర సైదులు తదితరులు పాల్గొన్నారు.


## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కు నివాళులర్పించిన కలెక్టర్,ఎమ్మెల్యేలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** విద్యుత్ తీగలు తగిలి ప్రమాదవశాత్తూ మృతి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్ నాయక్ మృతదేహానికి పలువురు ఉన్నత అధికారులు, నాయకులు నివాళులర్పించారు.సింగరేణి మండల పరిధిలోని వెంకిటియ తండాలో బుధవారం నవీన్ అంత్యక్రియలు జరిగాయి.ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ ఎస్ తోపాటు అటవీశాఖ ఉన్నత అధికారులు, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం డిఎఫ్ఓ సిద్దార్థ విక్రసింగ్ పలువురు ప్రజాప్రతినిధులు నవీన్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం తరుపునా అండహా ఉంటామని తెలిపారు. నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని కలెక్టర్ తో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. మృతుడు నవీన్ కు భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు.

# జంతర్ మంతర్ లో జర్నలిస్టుల ధర్నాకు కేంద్రం స్పందన

- టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై చర్యలు ప్రారంభం
- ప్రెస్ కౌన్సిల్‌కు కేంద్ర సమాచార,ప్రసారాల శాఖ లేఖ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జూలై 27న ఢిల్లీలోని జంతర్ మంతర్ లో నిర్వహించిన జర్నలిస్టుల ధర్నా పై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. టీడబ్ల్యూజేఎఫ్ ధర్నా అనంతరం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన వినతిపత్రం పై చర్యలు ప్రారంభమయ్యాయి.జర్నలిస్టుల సంక్షేమం,హక్కులు,ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత,చట్టపరమైన రక్షణ తదితర అంశాలపై టీడబ్ల్యూజేఎఫ్ ప్రధానమంత్రి కార్యాలయానికి వినతి పత్రం సమర్పించింది. ఈ వినతి పత్రంలో అక్రెడేటెడ్ జర్నలిస్టులకు 50 శాతం రైల్వే ఛార్జీ రాయితీ, ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ పునరుద్ధరణ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యకు చట్టపరమైన పరిష్కారం, స్వతంత్ర నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు,వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించడం,సవరణలు చేయడం, జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం,ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా ఉద్యోగులకు రక్షణ,కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు,జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం తదితర డిమాండ్లను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.ఈ వినతిపై PMOPG/ D/ 2026/0139147 నంబరుతో జూలై 28న ఫిర్యాదు నమోదు కాగా, సంబంధిత అంశాన్ని పరిశీలించేందుకు మీడియా యూనిట్ సెల్–Iకి బదిలీ చేసినట్లు రిజిస్ట్రేషన్ వివరాల్లో నమోదైంది. మరో కీలక పరిణామంగా, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నుంచి 2026 ఆగస్టు 8న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) కార్యదర్శికి అధికారిక లేఖ జారీ అయింది. టీడబ్ల్యూజేఎఫ్ తరపున సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సమర్పించిన ఫిర్యాదు ను ప్రస్తావిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం, సేవా పరిస్థితులు, చట్టపరమైన రక్షణ, సామాజిక భద్రత, కార్మిక హక్కులకు సంబంధించిన అంశాలపై తగిన చర్యలు తీసుకుని, ఫిర్యాదును వీలైనంత త్వరగా పరిష్కరించాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను కేంద్ర మంత్రిత్వ శాఖ కోరింది. తమ విజ్ఞప్తి మేరకు రైల్వే రాయితీ విషయం పై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కూడా స్పందించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు.

## మాజీ జడ్పీ చైర్మన్ పరామర్శలు





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలంలోని పలు గ్రామా ల్లో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు బుధవారం పర్యటించి అనారోగ్యం తో బాధపడుతున్న వారిని, ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.తొలుత గుంటుపల్లి గోపవరానికి చెందిన మందడపు వెంకటేశ్వరరావు, భీమవరం గ్రామానికి చెందిన శీలం నాగిరెడ్డి, భవానీపురం కి చెందిన కొండపల్లి రా ఘవరావు,బనిగండ్లపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి వీరు ఇటీవల అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారి స్వగృహాలకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఎర్రుపాలెం మండలానికి చెందిన న్యాయవాది, సీనియర్ పాత్రికేయుడు గంధం శ్రీనివాసరావు తల్లి శకుంతల ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే రాజులదేవరపాడు గ్రామానికి చెందిన వేమిరెడ్డి పెద్ద శివారెడ్డి ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, స ర్పంచ్ వేల్పుల బెంజిమెన్, మండల నాయకులు శేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, గూడూ రు రమణారెడ్డి, కోట శ్రీనివాసరావు, సంక్రాంతి కృష్ణారావు, అనుమోలు సాంబశివరావు, షేక్ మస్తాన్ వలి, షేక్ బహదూర్ ఖాన్,గద్దల శ్రీనివాసరావు, రవి, కృష్ణారెడ్డి,వెంకటరెడ్డి, మందడపు నరేష్,లక్కిరెడ్డి అప్పిరెడ్డి, వేమిరెడ్డి పూర్ణ, నాగేశ్వరరావు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా చైతన్య యాత్ర ముగింపు సభ

- అల్లిపురం క్రాస్‌రోడ్ నుంచి భారీ ప్రదర్శన
- భక్తరామదాసు కళాక్షేత్రంలో ముగింపు సభ
- హాజరుకానున్న కూనంనేని, బాగం

**బోనకల్, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ సమితి పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లాలో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రకు నేడు (బుధవారం) ఖమ్మంలో ముగింపు పలకనున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సీపీఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు. స్థానిక తూము ప్రకాశరావు భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, దేశంలో మార్పును కాంక్షిస్తూ జిల్లాలోని 20 మండలాల్లో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

**››› మూడు ప్రాంతాల నుంచి భారీ ప్రదర్శనలు...**

ప్రజా చైతన్య యాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మం నగరంలో మూడు ప్రాంతాల నుంచి భారీ ప్రదర్శనలు ప్రారంభమవుతాయని ఆనందరావు తెలిపారు. అల్లిపురం క్రాస్‌రోడ్, రోటరీనగర్, నయాబజార్ కళాశాల నుంచి ప్రదర్శనలు ప్రారంభమై జెడ్పీ సెంటర్ వద్దకు చేరుకుంటాయని చెప్పారు. అనంతరం మూడు ప్రదర్శనలు ఏకమై మహా ప్రదర్శనగా భక్తరామదాసు కళాక్షేత్రానికి చేరుకుంటాయని తెలిపారు. బోనకల్ మండల సిపిఐ కార్యకర్తలు, నాయకులు, ఆయా గ్రామ శాఖ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అల్లిపురం క్రాస్‌రోడ్ నుంచి ప్రారంభమయ్యే ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని ఆనందరావు కోరారు.

**››› కూనంనేని, బాగం హాజరు....**



భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగే ముగింపు సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డితో పాటు రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు హాజరవుతారని ఆనందరావు తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, ముష్టికుంట్ల సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ
- యూఎస్ పిసి ఆధ్వర్యంలో బోనకల్ తహసిల్దార్ కు వినతి పత్రం



**బోనకల్, ఆగస్టు 12(ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కో రుతూ యు ఎస్ పిసి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, ప్రజా ప్రభుత్వం గతంలో ఇ చ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ యూఎస్పిసి ఆధ్వర్యంలో బోనకల్ మండ ల కేంద్రంలో బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించి తాహసిల్దార్ కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ... పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, పెండిం గ్ డీఏలను ప్రకటించాలని, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, బీసీ గురుకుల టైం టేబుల్ ను మార్చాలని, కేజీబీవీ సర్వ శిక్ష అభియాన్ ఉపాధ్యాయ ఉద్యోగులకు రెగ్యులరైజ్ చేయాలని, సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని, ప్రమోషన్లు బదిలీలు ని ర్వహించాలని, 010 హెడ్ ద్వారా గురుకుల ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు సదాబాబు, మండల అధ్యక్షులు చిన రంగారావు, మండల కోశాధికారి పి. నరసింహారావు, మండల ఉపాధ్యక్షులు పి గోపాలరావు, బి సౌభాగ్య లక్ష్మి, టిపిటిఎఫ్ నాయకులు యాకూబ్ పాషా, నాగుల్ మీరా ,సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, మండల కార్యదర్శులు కే సురేష్, సిహెచ్ కోటేశ్వరరావు, రేఖం. శీను, బత్తుల నరసింహారావు, గోపీచంద్, ఎన్ నాగ మహేష్, సురేష్, కే వెంకటేశ్వర్లు, బిందు, శ్రీ దేవి, పి. రాణి, వేమ రత్నకుమారి,మేరీ,పావని, పద్మావతి, శ్రీలక్ష్మి, విజయలక్ష్మి సరస్వతి, హరికృష్ణ, భాషా బ్రహ్మం సత్యానందం, తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండ జూనియర్ కళాశాలలో స్వచ్ఛత పక్వాడా ప్రాగ్రాం

**ముదిగొండ ఆగస్టు 12(ప్రజా జ్యోతి )**ఖమ్మం మేరా యువ భరత్ మరియు ప్రజ్వల యువజన సం ఘం ఆధ్వర్యంలో డి వై ఒ ఏం రాం బాబు ఆదేశాల మేరకు అకౌంట్స్ అధికారి కే. భానుచందర్ సహకారం తో స్వచ్ఛత పక్వాడా ప్రా గ్రాం లో భాగంగా ముదిగొండ ప్రభుత్వం జూనియర్ కళాశాల లో పరిసరలో స్వచ్ఛత కార్యక్రమం మరియు ర్యాలీ చేసి యువతీ యువకులకు వ్యాచారచన పోటీలో నిర్వహించి గెలుపొందిన యువకులు బహుమతులు అందించటం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎస్ ఐ జి .హరిత, కళాశాల ప్రిన్సిపల్ మల్లిక, మై భారత్ వాలంటీర్ గుడిమల్లం మాధురి, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఎరుపాలెం ప్రజా జ్యోతి** మండలంలో నేడు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మధిర ఏడీఈ అనురాధ ఒక ప్రకటన లో తెలిపారు. మధిర మండలంలోని మాటూరు గ్రామ విద్యుత్ ఉపకేంద్రానికి ఇంటర్‌లింకింగ్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో మధిర 132 కేవీ సబ్‌స్టేషన్ నుండి ఎరుపాలెం మండలంలోని అన్ని సబ్ స్టేషన్ లకు రెండు గంటలపాటు ఉపకేంద్రాలకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆమె కోరారు.

## వరినాట్లలో పాల్గొన్న పీఎం శ్రీ జడ్పిహెచ్‌ఎస్ మడుపల్లి విద్యార్థులు



**మధిర ప్రజా జ్యోతి** క్షేత్ర పర్యటనలో భాగంగా మడుపల్లి విద్యార్థులు వరినాట్లలో పాల్గొన్నారు. అగ్రికల్చర్ ఫ్యాకల్టీ మెంబర్ ఎం. సుష్మ ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థులు ఫీల్డ్ విజిట్ లో పాల్గొన్నారు. దీని ద్వారా విద్యార్థులు వ్యవసాయ కూలీల కష్టాన్ని అర్థం చేసుకోవడమే కాక రైతులు పంటలను పండించి ప్రజలకు అందించే ప్రక్రియలో రైతు కృషిని, సేవా తత్పరతను అర్థం చేసుకున్నారని హెచ్.ఎం . తోట నరసింహారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు శీలం నర్సిరెడ్డి, ఏడవ వార్డు కౌన్సిలర్, ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు, బాజోజు జ్ఞానేశ్వర్ చారి, శీలం శ్రీదేవి, మూడ్ సాములు విద్యార్థినీ విద్యార్థులు నవ్య, అక్షయ, అంజలి, సంజన, హాసిని, మాన్విత, శివమ్మ, అనిత, అనన్య, ఆకాష్, నాగరాజు, వరుణ్, వంశీధర్, మహేష్, వెంకటేశ్వర్లు, భువనేశ్వర్, రంజిత్, సంతోష్, సత్యనారాయణ రెడ్డి, అజిత్ పాల్గొన్నారు.